ఆంధ్రప్రభ

బరింజప, బాలకృష్ణశివ ప్రసాద, మహేశ్వరం,హర్షతదితరులు పాల్గొన్నారు. | ప్రభావాలపై అవగాహన పెంచడానికి ఉద్దేశించిన | కృష్ణమ్మ, ఆరోగ్య సిబ్బంది, పాల్గొ

# జాతీయ సంస్కృత సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

## వీసి ఆచార్య కృష్ణమూర్తి

**తిరుపతిరూరల్,జూలై11( ప్రభ న్యూస్):** ప్రపంచంలో ఉన్నటువంటి అత్యంత ప్రాచీనమైన భాషలలో సంస్కృత భాష ఒకటని, సంస్కృత భాష ప్రపంచంలో ఉన్న అనేక నాగరికత భాషలకు మూలం అని జాతీయస్థాయి సంస్కృత సాహిత్య అకాడమీ, తిరుపతి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో జూలై 12 నుంచి 14వ తేదీ వరకు మూడు రోజుల పాటు జాతీయ సంస్కృత సమ్మేళన కార్యక్రమం వర్సిటీ ఓపెన్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు వర్సిటీ ఉపకులపతి ఆచార్య జీఎస్ఆర్. కృష్ణమూర్తి పేర్కొన్నారు. తిరుపతిలోని స్థానిక జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో సంస్కృతి సాంప్రదాయాలు ప్రాచీన కథలకు వెల్లివిరిసిన, ప్రాచీన సంస్కృత భాషను ప్రజలలో తీసుకెళ్లేందుకు ఈ జాతీయ స్థాయి సంస్కృత సమ్మేళనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. సంస్కృత భాష సమ్మేళనం తిరుపతిలో చేసేందుకు జాతీయ స్థాయి సాహిత్య సంస్కృత అకాడమీ ముందుకు




సమావేశంలో మాట్లాడుతున్న ఉపకులపతి కృష్ణమూర్తి

రావడం అభినందనీయమన్నారు. సంస్కృతసాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్కృత భాష యొక్క వైశిష్ట్యాన్ని అమరాన్ని ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసేందుకు తిరుపతిలో ఈ జాతీయ స్థాయి సాంస్కృతిక సమ్మేళనంనిర్వహిస్తున్నామన్నారు. ప్రాచీన మధ్యయుగ కాలం నాటి సంస్కృత భాషలో కేవలం ధార్మిక, దార్శనిక గ్రంథాలే కాకుండా వివిధ విజ్ఞాన విషయకరమైనటువంటి విధి న్యాయ శాస్త్ర గ్రంథాలు కూడా ఉన్నాయని వెల్లడించారు. గణిత, జ్యోతిష్య, ఖగోళ, ధాతు విజ్ఞాన, కృషి విజ్ఞాన, యోగ మనోవిజ్ఞాన, నృత్య, సంగీత, సాహిత్య, జీవ విజ్ఞానం, సివిల్ ఇంజనీరింగ్, న్యాయ శాస్త్రం, తర్కశాస్త్రం వంటి మొదలైన అనేక విషయ సబ్జెక్టులలో సంస్కృత భాష యొక్క యోగదానం అనుపమానమైనదని అన్నారు. రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, భారత ప్రభుత్వం, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ కేంద్ర సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ, మైసూరు సంస్కృతిక ఫౌండేషన్ సహకారంతో తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో మొదటిసారిగా సంస్కృత సమ్మేళనాన్ని మూడు రోజులపాటు నిర్వహిస్తున్నామన్నారు. ఈ జాతీయస్థాయి సమ్మేళనంలో అనేక చర్చలు, సదస్సులు, పరిశోధనా పత్రాల సమర్పణలు జరుగుతాయన్నారు. మొదలైన విభిన్న క్షేత్రాలలో సంస్కృత భాష యొక్క ఆవశ్యకతను గురించి చర్చను నిర్వహిస్తామన్నారు. కవి సమ్మేళనం, సంస్కృత అష్టవధానం, హరికథ, సంస్కృత కథాకథనం, సంస్కృత శోభాయాత్ర, తాళపత్ర గ్రంథాల ప్రదర్శన, నిత్యజీవితంలో ఉపయోగించే వస్తువుల సంస్కృత శబ్దాల పలక ప్రదర్శనం, నాటక కార్యక్రమాలను మూడు రోజులపాటు నిర్వహిస్తామన్నారు. అష్టావధానంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సహస్రావధాని, బ్రహ్మర్షి మాడుగుల నాగఫణి శర్మ సంస్కృత అష్టావధానాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు. రామాయణంలోని సుందరకాండని ఆధారంగా చేసుక ని హరికథని విశాఖ హరి, మహాభారతంలోని దుర్వాసోతిధ్యానికి సంబంధించిన హరికథ గానాన్ని డాక్టర్ శంకర్ బట్ ప్రసంగించనున్నారు. ఈ జాతీయస్థాయి సమ్మేళనంలో ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేరళ రాష్ట్ర గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ సెక్రటరీ గోవింద్ మోహన్, సాహిత్య అకాడమీ ప్రెసిడెంట్ మాధవ్ కౌశిక్, టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి హాజరవుతున్నట్లు వెల్లడించారు. దేశం వ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన సంస్కృత పండితులు, కవులు, పరిశోధకులు జాతీయస్థాయి సమ్మేళనంలో విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ చల్లా వెంకటేశ్వర్, ఫైనాన్స్ ఆఫీసర్ ఆచార్య చక్రవర్తి రాఘవన్, పీఆర్ఓ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

Date: 12/07/2023, Edition: Chittoor, Page: 15
Source : https://epaper.prabhanews.com/

ఆంధ్రప్రభ

# సంస్కృత భాషపై అవగాహన ర్యాలీ



జండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న అధికారులు

**తిరుపతిరూరల్,జూలై11( ప్రభ న్యూస్):** తిరుపతిలోని స్థానిక జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించేజాతీయస్థాయి సంస్కృత సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయంలోని విద్యార్థిని, విద్యార్థులతో సంస్కృత భాష అవగాహన ర్యాలీని వర్సిటీ భరతమాత విగ్రహం నుంచి ఉప కులపతి ఆచార్య జి ఎస్ ఆర్ కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం సంస్కృతి, సాంప్రదాయాల శాఖ, సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ, మైసూర్ సాంస్కృతిక ఫౌండేషన్ యొక్క సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మేళనంలో భాగంగా తిరుపతి ప్రజలకు సంస్కృత భాష పై అవగాహన కలిగించేందుకు ఈ ర్యాలీని నిర్వహిస్తున్నామన్నారు. సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కే. శ్రీనివాసరావు, డిప్యూటీ సెక్రటరీ సురేష్ బాబులు మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతీయ భాషలలో సంబంధించిన ప్రజలకు కూడా సంస్కృతాన్ని దగ్గరగా తీసుకెళ్లేందుకు విస్తృతమైన కార్యక్రమాలలో భాగంగా ఈ అవగాహన కార్యక్రమం జాతీయ సమ్మేళనాన్ని తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవగాహన ర్యాలీ విశ్వవిద్యాలయంలోని భరతమాత విగ్రహం నుంచి రామకృష్ణ డీలక్స్ జ్యోతి టాకీస్ సెంటర్ మహతి రోడ్, ఎస్వీ ఆర్ సర్కిల్ మీదుగా సంగీత కళాశాల, బాలాజీ కాలనీ నుండి దక్షిణ గేటు మీదుగా విశ్వవిద్యాలయంలో ముగిసింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమం కోఆర్డినేటర్ ఆచార్య కే. గణపతి బట్, అడిషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ జె.వి. చక్రవర్తి, విద్యార్థులు కాలేజీల నుంచి విద్యార్థులు, వేదిక్ విశ్వవిద్యాలయం నుంచి విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధకులు పాల్గొన్నారు.

Date: 12/07/2023, Edition: Chittoor, Page: 13
Source : https://epaper.prabhanews.com/